ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART -IV-B EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

13] AMARAVATI, TUESDAY, 29th NOVEMBER, 2022.

## ANDHRA PRADESH ACTS, ORDINANCES AND REGULATIONS Etc.,

## ఆంధ్రప్రదేశ్ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి.

2022, నవంబరు, 27వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశపు ఆంగ్లము భాషలోని అధికార పాఠమును భారత సంవిధానము యొక్క 348 (3) అనుచ్ఛేదము క్రింది అందరి ఎరుక నిమిత్తము ప్రచురించబడుచున్నది.

## 2022లోని 13వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో గవర్నరుచే జారీ చేయబడినది.

### ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982ను ఇంకనూ సవరించుటకైన అధ్యాదేశము.

ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982 యొక్క 78-ఏ పరిచ్ఛేదము, ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలలో బోధన మరియు బోధనేతర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు గురించి తెలియజేస్తున్నందుననూ;

మరియు, 01-01-2022వ తేది నుండి అమలులోవున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 (2022లోని 4వ చట్టము) ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 క్రింద ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు అరవై రెండు సంవత్సరములకు పెంచబడినందుననూ;

మరియు, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచిన దరిమిలా, 01-01-2022 నుండి తగిన పూర్వ వర్తింపుతో అమలు అయ్యే విధముగా ఆంధ్రప్రదేశ్ విద్యాచట్టము, 1982 యొక్క 78-ఏ పరిచ్ఛేదపు నిబంధనను సవరించుట ద్వారా ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలలో బోధన మరియు బోధనేతర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచవలెనని నిర్ణయించడమైనందునను,

మరియు, 2022, జనవరి 1వ తేదీ మరియు అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2022 ప్రచురణ తేదీ వరకు సర్వీసు నుండి పదవీ విరమణ పొందినట్టి బోధన మరియు బోధనేతర ఉద్యోగులను తిరిగి తీసుకొనవలెనని కూడా నిర్ణయించడమైనందునను,

మరియు, రాష్ట్ర శాసనమండలి ఇప్పుడు సమావేశములో లేనందునను మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడినవని ఆంధ్రప్రదేశ్ గవర్నరు అభిప్రాయపడినందునను,

భారత సంవిధానములోని 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు, ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీచేయుచున్నారు:-

1. (1) ఈ అధ్యాదేశమును ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2022, జనవరి 1వ తేదీన మరియు అట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982 లోని 78-ఏ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (1) లోని ప్రారంభ పేరాగ్రాపులో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (1) క్రిందవున్న మొదటి వినాయింపు మరియు రెండవ వినాయింపుకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"అయితే, 2022 జనవరి 1వ తేదీకి మరియు ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2022 యొక్క ప్రచురణ తేదీకి మధ్య అరవై సంవత్సరముల వయస్సు నిండిన మీదట సర్వీసు నుండి పదవీ విరమణ పొందిన ఏదేని ఎయిడెడ్ ప్రైవేటు విద్యా

సంస్థలో పనిచేయుచున్న ప్రతియొక ఉపాధ్యాయుడు లేదా బోధనేతర సిబ్బంది యొక్క సభ్యుడు సదరు అధ్యాదేశపు ప్రచురణ తేదీ నుండి అమలులోనికి వచ్చు విధముగా సర్వీసు/పదవిలోనికి తిరిగి తీసుకొనబడవలెను:

అంతేకాకుండా, ఇంకనూ 2022, జనవరి 1వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2022 యొక్క ప్రచురణ తేదీకి మధ్యగల సదరు విరామ కాలావధిని విహితపరచబడునట్టి రీతిలో పరిగణించవలెను."

iii) ఉప-పరిచ్ఛేదము (2) లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(iv) దాని క్రిందవున్న విశదీకరణలో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

**బిశ్వభూషణ్ హరిచందన్**
ఆంధ్రప్రదేశ్ గవర్నరు.

**జి. సత్య ప్రభాకరరావు,**
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయ, శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.